





# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 23, జూన్, 2025


# బిల్లులు లేక కాంట్రాక్టర్ల లబోదిబో..?




- బిల్లులు వచ్చిన వడ్డీలకు సరిపోని వైనం..
- ఆదిలోనే ఆగిపోతున్న అభివృద్ధి పనులు..
- చేతులెత్తేస్తున్న కాంట్రాక్టర్లు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - పేరు గొప్ప ఊరు దిబ్బలా ఉంది మండల పరిస్థితి అట్టహాసంగా అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలు జరుగుతున్నప్పటికీ జరుగుతున్న పనులకు, గతంలో జరిగిన పనులకు బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో పనులు చేసిన కాంట్రాక్టర్లు లబోదిబోమని బోరున విలపిస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ అభివృద్ధి పనుల సంబంధిత మంత్రులతో మండల సమస్యలను చర్చించి వర్కులు తెచ్చినప్పటికీ నియోజకవర్గ పరిధిలోనే పనులు చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో వర్కులకు సంబంధించిన సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కాంట్రాక్టర్లను ఒప్పించి పనులు మొదలు పెట్టినప్పటికీ బిల్లులు సకాలంలో అందకపోవడంతో పనులను అర్ధంతరంగా మధ్యలోనే ఆపివేసి మా వల్ల కాదు మహాప్రభో అంటూ చేతులెత్తేస్తున్నారు.

2లో

## నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు


మందుల అమ్మకం..!?

సూర్య కథనానికి స్పందన

అశ్వారావుపేట పోలీస్ శాఖ హెచ్చరిక



అశ్వారావుపేట రూరల్, సూర్య మేజర్ న్యూస్) - వ్యవసాయానికి సంబంధించిన విత్తనాలు, ఎరువులు, మందులు, నకిలీవి అమ్మితే కఠిన చర్యలు తప్పవని అశ్వారావుపేట పోలీస్ శాఖ అధికారులు హెచ్చరించారు. మండల పరిధిలోని వినాయకపురం గ్రామంలోని ఓ ఫర్టిలైజర్ షాపును మండల వ్యవసాయ అధికారి శివరామ ప్రసాదుతో పాటు పోలీస్ శాఖ అధికారులు ఆదివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులలో గోదాములలో నిలువ ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను, రికార్డులను పరిశీలించారు.

2లో

## వర్షపు చినుకుతో చిగురించిన ఆశలు



పెనుబల్లి మండలం వ్యాప్తంగా ఓ మోస్తారు వర్షం

అన్నదాత ముఖాల్లో ఆనందం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్. : పెనుబల్లి మండల వ్యాప్తంగా శనివారం రాత్రి, ఆదివారం ఒక మోస్తారు వర్షం కురిసింది. పెళ్లి బండి మండల రైతాంగ అశలు చిగురించాయి. ఈశాన్య ఋతుపవనాలు సంవత్సరం ముందుగానే ప్రవేశించాయన్న వాతావరణ శాఖ సమాచారంతో పత్తి, మిర్చి, రైతులు దుక్కి దున్ని విత్తనాలు నాటారు. జూన్ నెల ప్రవేశించి 15 రోజులు దాటుతున్న వర్షాలు కురవక పోవడంతో పెట్టుబడి పెట్టి విత్తనాలు నాటిన రైతన్నలు ఆందోళన చెందారు. వరి పొలాల్లో వరి సాగు రైతులు నార్లు పోసి వర్షం కోసం ఆకాశవైపు చూశారు.

2లో






2లో

## సిపిఐ పార్టీ మండల 20వ మహాసభలు

పాల్గొన్న జిల్లా కార్యదర్శి ఎస్కే సాబిర్ పాషా.

- సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా వ్యాప్తంగా రైతులకు సాగునీరు విడుదల చేయాలి
- ఇందిరమ్మ కమిటీలో అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా ఎంపిక చేయాలి
- మోడీ ప్రభుత్వం దుష్ట పరిపాలన విడనాడాలి
- ఎన్కౌంటర్ కగార్ పేరుతో 2026 నాటికి మావోయిస్టులను హతమార్చడం సరైనది కాదు
- పేదరిక నిర్మూలన, అభివృద్ధిపై దృష్టిస్ సాధించాలి

# బిల్లులు లేక కాంట్రాక్టర్లు లబోదిబో..

మొదటి పేజీ తరువాయి

గతంలో పనిచేసిన కాంట్రాక్టర్లకే పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లులు చెల్లించలేకపోవడంతో కాంట్రాక్టర్ల పరిస్థితి అయోమయంగా మారి తెచ్చిన డబ్బులకు వడ్డీలు కట్టలేక దిక్కుతోచని పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారుల దృష్టికి పలుమార్లు బిల్లుల విషయాన్ని తీసుకెళ్లినప్పటికీ అధికారులు కూడా ఏమీ చేయలేని పరిస్థితులలో అభివృద్ధి పనులు అర్ధంతరంగా నిలిచిపోతున్నాయి. ఇటీవల చెరువులు, కుంటలు, అభివృద్ధి చేసే దిశలో అట్టహాసంగా ప్రారంభత్సవాలు జరుపుకున్న పనులు నత్తనడకన నడుస్తూ వర్షాకాలం రాకమునుపే పూర్తి చేయాలనుకున్న పనులు ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పై ఉన్న అభిమానంతో కొంతమంది కాంట్రాక్టర్లు ముందుకు వచ్చినప్పటికీ బిల్లుల జాప్యంపై ఏమి చేయలేని పరిస్థితులలో కాంట్రాక్టర్లు మొహం చాటేస్తున్నారు. నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలనే ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రధాన లక్ష్యం గా ముందుకు వెళుతుంటే జరిగిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం సకాలంలో బిల్లులను కాంట్రాక్టర్లకు అందించలేకపోవడంతో ఆయన లక్ష్యానికి నీలి నీడలు అలుముకుంటున్నాయి. ఇకనైనా కాంట్రాక్టర్ల గోడును, గోసను, పట్టించుకోని బిల్లులను సకాలంలో చెల్లించి అభివృద్ధి పథకాలకు బ్రేక్ పడకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సిపిఐ పార్టీ మండల 20వ మహాసభలు

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని ఎస్ కే టి ఫంక్షన్ హాల్ లో రాయపూడి రాజేష్ అధ్యక్షతన ఆదివారం సిపిఐ పార్టీ మండల 20వ మహాసభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ భూములకు నీరు అందించిన తర్వాతనే బయటకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. నూతన ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో కమిటీ పారదర్శకంగా వ్యవహరించాలని, పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించాలన్నారు. కమ్యూనిస్టుల పై నరేంద్ర మోదీ, అమిత్ షా కక్ష కట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని దేశ సంపదను మోడీ అమిత్ షా దోచుకుంటున్నారని, మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలన్నారు. 2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకునిమరి ఎన్ కౌంటర్లు చేస్తుండడం, మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు. అనంతరం సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య మాట్లాడుతూ పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, నారాటి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సైరెడ్డి పుల్లారెడ్డి, కమటం వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మి కుమారి,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్,సిపిఐ మండల నాయకులు, అనంతనేనీ సురేష్, అనంతనేనీ శేఖర్, మేలపుర సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, కమటం సురేష్, అక్కెనపల్లి నాగేంద్రబాబు, దండి నాగేష్, సర్వకృష్ణ, ఏడెల్లి కమలాకర్, చెలికాని శ్రీనివాస్, రెడ్డిబోయిన వెంకన్న, మల్లబోయిన లింగయ్య, తేజావత్ జయమ్మ, తురక అచ్చమ్మ, బెజ్జనబోయిన నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు చినుకుతో చిగురించిన ఆశలు



మొదటి పేజీ తరువాయి

పెట్టిన పెట్టుబడి నష్టపోయి మరలా వ్యవసాయ పనులకు పెట్టుబడి పెట్టవలసిన పరిస్థితి ఏర్పడి ఆర్థిక భారం మోయవలసి వస్తుందేమోనని దిగులు చెందుతున్న తరుణంలో శనివారం రాత్రి ఆదివారం కురిసిన ఓ మోస్తారు వర్షం ప్రస్తుతానికి అన్నదాతలకు ఊరట లభించింది. వాతావరణం మెగాకృతమై ఉండడంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతు ఆశ పడుతున్నాడు. కాలం సరిగ్గా చూసి రైతు పెట్టుకున్న ఆశలు అడియాసలే కాకుండా వర్షాలు మెండుగా కురుస్తాయని ఆశించి రైతన్నలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

# నకిలీ విత్తనాలు, పురుగు మందులు విక్రయిస్తే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఎస్సై యాయతి రాజు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి రసీదులు లేకుండా వ్యవసాయ ఉత్పత్తులు అమ్మితే చర్యలు తీసుకుంటామని నకిలీ ఎరువులు, విత్తనాలు, మందులు, అమ్మితే షాపులు సీజ్ చేసి షాపు యజమానుల పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అత్యధిక లాభాలు గడించాలని ఆశతో పట్టణంలోని కొన్ని ఫెర్టిలైజర్ షాపుల యజమానులు నాసిరకం ఉత్పత్తులను రైతులకు అంటగడుతూ ఎటువంటి రసీదులు లేకుండా అమ్ముతున్నారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని అటువంటి వారి పై నిఘా పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఇంకా అయన మాట్లాడుతూ వ్యాపారస్తులు,సంస్థలు,వ్యక్తులు రైతన్నను మోసం చేస్తూ నకిలీ విత్తనాలు,పురుగుమందులు విక్రయిస్తే పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపుతామని మాపై ఉన్నత అధికారుల ఆదేశం మేరకు, ప్రత్యేక ప్రణాళిక రూపొందించి టీంలను రంగులోకి దింపామని . మండల కేంద్ర దిగువ గ్రామాలలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తూ రైతులకు పెట్టుబడి రూపంలో కొంతమంది విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అధిక ధరలతో ఇచ్చి అధిక వడ్డీలతో రైతు పండించిన పంటను పెట్టుబడిదారులు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తారన్న పూర్తి సమాచారం సేకరిస్తున్నామని అన్నారు. నకిలీల సమాచారం తెలిస్తే తక్షణమే మాకు సమాచారం అందించాలని వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్సై రామ్మూర్తి,పోలీస్ సిబ్బంది,మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు

# సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా వ్యాప్తంగా రైతులకు సాగునీరు విడుదల చేయాలి

## పేదరిక నిర్మూలన, అభివృద్ధిపై దృష్టిస్ సాధించాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా







**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) –** అశ్వాపురం ఎస్ కే టి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాయపూడి రాజేష్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ పార్టీ మండల 20వ మహాసభలో ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ఎస్కె షబ్బీర్ భాష పాల్గొని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ భూములకు నీరు అందించిన తర్వాతనే బయటకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు,ప్రశ్నించే కమ్యూనిస్టుల పై నరేంద్ర మోదీ, అమిత్ షా కక్ష కట్టి బూటకపు ఎన్కౌంటర్లు చేస్తున్నారని దేశ సంపదను మోడీ అమిత్ షా దోచుకుంటున్నారని, మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు పలువురు మావోయిస్టుల ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోతే సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా స్వీకరించి న్యాయ విచారణకు ఆదేశించాలన్నారు. ఘటనపై ప్రధాని మోడీ, కేంద్ర హెూమ్ మంత్రి అమిత్ షా శత్రుదేశంపై విజయం సాధించిన రీతిలో స్పందించడం విచారకరమని తెలిపారు. స్థానిక ప్రజల హక్కులు, వనరుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న వారిని ఏకపక్షంగా ఎన్కౌంటర్ చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఇది శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యగా చూడాలని అన్నారు. 2026 మార్చి 31 వరకు నక్సలైట్లను అంతముందిస్తామని లక్ష్యంగా పెట్టుకునిమరి ఎన్ కౌంటర్లు చేస్తుండడం, మరోపక్క తాము శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టులు ప్రకటిస్తున్నప్పటికీ పట్టించుకోకపోవడం ద్వారా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఎన్ కౌంటర్లకు పాల్పడుతున్న విషయం స్పష్టమవుతుందన్నారు. ఇది ప్రజాస్వామిక హక్కులకు విఘాతం కలిగించే అంశమని, వీటన్నింటినీ పరిగణలోకి తీసుకొని సుప్రీంకోర్టు న్యాయ విచారణ చేపట్టవలసిన అవసరం ఉందని కోరారు. అలాగే సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యలి మాట్లాడుతూ పేద ప్రజలకు ఎర్ర జెండానే భరోసా అని, పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, ప్రతి పంచాయతీలో సిపిఐ ప్రాతినిధ్యం ఉండే విధంగా ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, నారాటి ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, సైరెడ్డి పుల్లారెడ్డి, కమటం వెంకటేశ్వరరావు, మున్నా లక్ష్మి కుమారి,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్,సిపిఐ మండల నాయకులు, అనంతనేనీ సురేష్, అనంతనేనీ శేఖర్, మేలపుర సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్, రాయపూడి రాజేష్, ఈనపల్లి పవన్ సాయి, కమటం సురేష్, అక్కెనపల్లి నాగేంద్రబాబు, దండి నాగేష్, సర్వకృష్ణ, ఏడెల్లి కమలాకర్, చెలికాని శ్రీనివాస్, రెడ్డిబోయిన వెంకన్న, మల్లబోయిన లింగయ్య, తేజావత్ జయమ్మ, తురక అచ్చమ్మ, బెజ్జనబోయిన నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులను ఆశీర్వదించిన మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి

**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు మనవడు పంచకట్టు వేడుక, మనవరాలి వస్త్రాలంకరణ వేడుకకు కొత్తగూడెం మున్సిపల్ ఆవ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ కౌన్సిలర్స్ రుక్మంగాధర్ బండారి, అంబుల వేణుగోపాల్, రావి రాంబాబు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, లక్కీ పాల్గొన్నారు.

## కోయగూడెం ఓ.సీలో పర్యటించిన డైరెక్టర్





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** కోయగూడెం ఉపరితల గనిలోసింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్, ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు ఆదివారం పర్యటించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్బంగా వారు పని స్థలాలను సందర్శించి, అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించారన్నారు. రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఇల్లందు సింగరేణి ఏరియా జి.యం వి.కృష్ణయ్య ను అడిగినట్లు తెలిపారు. వర్షాకాలంలో ఎదురైయ్యే సమస్యలను గురించి, అధికారులకు తగు సూచనలు చేశారన్నారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి, రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా, ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని, బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచే, జి.13 బొగ్గు ఉత్పతి అయే లాగా చూడాలని, ఉపరితల గనుల్లో ఉద్యోగులకు, రక్షణ పరమైన జాగ్రత్తలు, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారన్నారు .ఈ కార్యక్రమం లో కోయగూడెం ప్రాజెక్టు అధికారి పి.ఓ. గోవింద రావు, మేనేజర్ శ్రీనివాస్, క్వాలిటీ మేనేజర్ రాందాస్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## పలు గ్రామాలలో సిపిఐ పార్టీ గ్రామ శాఖలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** మండలపరిధి లోని పలు గ్రామాలలో సిపిఐ పార్టీ గ్రామ శాఖలు నిర్వహించినట్లు పార్టీ మండల కార్యదర్శి గుగులోత్ రామచందర్ తెలిపారు. సులానగర్, సింగరేణి కాలని, టేకులపల్లిగ్రామశాఖలలో అయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్నా, లేకున్నా పేద ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. అనంతరమునూతన శాఖ మహాసభలో కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. టేకులపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా అయిత శ్రీరాములు,సహాయ కార్యదర్శిగా తేజావత్ మధు,సతీష్ లను ఎన్నుకున్నారన్నారు. సులానగర్ గ్రామ శాఖ నూతన కార్యదర్శిగా కీర్లపూడి సుందర్ పాల్ ,సహాయ కార్యదర్శిగా గోను ఆనంద్ రావు,సింగరేణి కాలనీ శాఖ కార్యదర్శిగా తేజావత లక్ష్మణ్, సహాయ కార్యదర్శిగా జ్యోతిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు ఎజ్జు భాస్కర్ ,గూగులోత్ శ్రీను, భానోత్ వీరన్న , ఇస్లావత్ రవీందర్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## ములగ సాగుకు రైతులు చొరవ చూపాలి

**తక్కువ పెట్టుబడి అధిక దిగుబడి**

**ఉపాధి హామీ పథకం రైతులకు వరం**

**ఏపీవో రామచంద్రరావు**

**అశ్వారావుపేట రూరల్, సూర్య ( మేజర్ న్యూస్) –** ఉపాధి హామీ పథకం ద్వారా ములగ మొక్కలు నాటడం, వాటి పెంపకానికి ఆర్థిక సహాయం పొందే అవకాశం ఉందని. ఈ పథకం ద్వారా రైతులు, కూలీలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఇది ఒక మంచి మార్గమని అశ్వారావుపేట ఉపాధిహామీ మండల అధికారి రామచంద్రరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యం గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలకు పని కల్పించడం, ఆదాయాన్ని పెంచటమే ధ్యేయంగా ఈ పథకం ఉపయోగపడుతుందన్నారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు మునగ మొక్కలు నాటడానికి, వాటి పెంపకానికి ఆర్థిక సహాయం పొందవచ్చని తెలిపారు. ఐదు ఎకరాల కంటే తక్కువ భూమి కలిగి ఉండి , ఉపాధి హామీ జాబ్‌కార్డు కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులని, రైతులపై ఆర్థిక భారం పడకుండా మునగ మొక్కలు నాటడం, గుంతలు తవ్వడం, ఇతర సంబంధిత పనులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని,రైతులకు అదనపు ఆదాయం పొందాలని ప్రభుత్వం పూర్తిస్థాయిలో సబ్సిడీ కల్పిస్తూ. రైతన్నలు ఆర్థిక భారం నుండి బయటపడి ఆర్థికంగా ఎదగాలని దృఢ సంకల్పంతో ఉందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని,ఈ పథకం కింద గ్రామ పంచాయతీల అధికారులు, వ్యవసాయ శాఖ మరియు ఇతర సంబంధిత అధికారులు ఈ ప్రక్రియ కొనసాగిస్తారని , పూర్తి సమాచారం మీరు మీ గ్రామ పంచాయతీ లేదా వ్యవసాయ అధికారిని సంప్రదించి, మునగ మొక్కల పెంపకం కోసం ఉపాధి హామీ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని ఏపీవో రామచంద్రరావు తెలిపారు. ఈ పథకం ద్వారా, రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందన్నారు.

# పదవులు ముఖ్యం కాదు...

## ఇల్లందును అభివృద్ధి చేయాలన్నదే నా తపన



**ఎమ్మెల్యే కోరం హయాంలోనే ఇల్లందు అభివృద్ధి**

**మడత రమ చైర్మన్ హయాంలో కష్టపడి 120 కోట్లు మంజూరు చేయించాము**

**ఇల్లందు పట్టణంలోని గృహాలన్నింటిని క్రమబద్ధీకరించాలన్నదే తమ లక్ష్యం**

**విలేకరుల సమావేశంలో మడత వెంకట్ గౌడ్**

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** తమకు పదవులు ముఖ్యం కాదని ఇల్లందు పట్టణాన్నీ భివృద్ధి చేయాలన్నదే తన తపన అని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం జగదంబ సెంటర్లోని ఏక్తా హౌస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో గౌడ్ మాట్లాడారు. 2014 శాసనసభ ఎన్నికల్లో గెలిచిన కోరం కనకయ్య తన హయాం లో మున్సిపల్ చైర్మన్ గా ఉన్నటువంటి మడత రమ, వైస్ చైర్మన్ గా ఉన్నటువంటి తాను వారానికి మూడు రోజులు హైదరాబాదులో ఉండి ఇల్లందు అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.120 కోట్లు మంజూరు చేయించామని అన్నారు. ఇల్లందు పట్టణ క్రమబద్ధీకరణ కోసం జీవో నెంబర్ 224 తే ది 3.10.2017 నీ మరియు దానికి అనుసంధానంగా జారీ చేసిన జీవో నెంబర్ 373 తేదీ 24.3.2005 ఉత్తర్వులను అమలు చేస్తూ ఇల్లందు పట్టణ నివాస గృహాలను, వ్యాపార సముదాయాలను క్రమబద్ధీకరించాలని కోరారు. తొలుత పట్టణంలో 8 వేల గృహా సముదాయాల క్రమబద్ధీకరించాలని తాము ఆనాటి ప్రభుత్వాన్ని కోరగా, సమాచార లోపంతో కేవలం మూడు వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, సర్వే అనంతరం 14 వందల ఇండ్లు క్రమ బద్దీకరణకు నోచుకున్నాయన్నారు. ఈ విషయమై తాను ఇల్లందు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలియజేసినట్లు ఆయన తెలిపారు. జెకె 5 ఓసి మూసి వేసిన సందర్భంగా ఆ స్థలాన్ని నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆనాడు ఓసి విస్తరణ కోసం భూములు కోల్పోయిన ఎస్టి వారికే ఉద్యోగాలు ఇచ్చారని, కానీ వారితోపాటు గిరిజన ఇతరులకు కూడా ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలోని ఫారెస్ట్ స్కూల్ స్థలం కోర్టు సముదాయాల కోసం మంజూరు చేయించుకున్నారని, కానీ జిల్లాల విభజనలో ఆ కోర్టు ఇతర ప్రాంతాలకు బదిలీ అయిందని, ఇప్పటికైనా ఆ స్థలాన్ని మున్సిపాలిటీకి అప్పగించినట్లయితే ప్రతి ఏటా తాము దసరా ఉత్సవాలను జరుపుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో సిహెచ్. రమేష్, కొర్లపాటి కిరణ్, మామిడి శివ, మునాఫ్, కోటగిరి రాజు, కోడి రాజేందర్, మేకల నగేష్, బండి సతీష్ గౌడ్, బాణాల శ్రీను ఏక్తా హౌస్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## స్ఫూర్తినిచ్చిన "సండే బ్రిక్స్ ఛాలెంజ్"





**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్‌న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించిన "సండే బ్రిక్స్ ఛాలెంజ్" విజయవంతంగా సాగింది. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. బ్రిక్స్ ఛాంపియన్ కొరకు పోటా పోటీగా ముందుకొచ్చిన యువత వారి ఉత్సాహంతో అందరినీ ఛాంపియన్స్ గా గుర్తించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్..ఈ సెషన్ ప్రారంభానికి ముందే, పోటీకి అవసరమైన మిషన్లు,మట్టి, ఇసుక, సిమెంట్, నీరు, నీడ, తాగునీటి ఏర్పాట్లతో సహా అన్ని ఏర్పాట్లు సమగ్రంగా పూర్తి చేయబడ్డాయి. పోటీలో పాల్గొనేవారికి అవీ సులభంగా అందేలా ప్లాన్ చేయడమైంది. విద్యాశాఖ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చాలా క్రమబద్ధంగా చేపట్టబడింది. ఫారమ్ నింపడం, సమూహాలుగా విభజించడం మొదలైన ప్రక్రియలు సజావుగా సాగాయి. ఆరుగురు చొప్పున గుంపులు ఏర్పడి, ఏడు మిషన్లపై 168 మంది యువతీ యువకులు పాల్గొన్నారు.ఒక్కో మిషన్ దగ్గర ఒక డిపిఎం, ఉద్యోగిని ఇన్‌చార్జ్‌గా నియమించి వారిని మార్గనిర్దేశనం చేస్తూ, సాంకేతిక సహకారం అందించారు.వారు తమ జట్లను ప్రోత్సహిస్తూ, మిశ్రమం తయారీ, బ్రిక్స్ రూపొందించడంలో సహకరించారు. ఇది ప్రతి బృందంలోని సభ్యుల్లో టీం వర్క్, ఐక్యత, ఉత్సాహాన్ని పెంచింది.ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి స్వయంగా పరిశీలిస్తూ "ఎలా చేస్తున్నారు. ఇంకా మెరుగుగా ఎలా చేయాలో" సూచనలు ఇచ్చారు. ప్రాక్టికల్‌గా కూడా పాల్గొని, యువతలో మరింత స్ఫూర్తిని నింపారు. దీనికి బెంగుళూరు నుంచి వచ్చిన సిఎస్ఈబి నిపుణులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించారు.చివరగా పోటీలో పాల్గొన్న వారందరినీ విజేతలుగా ప్రకటిస్తూ టీ షర్ట్లు,క్యాప్లు కలెక్టర్ అందజేశారు.ఇలాంటి వినూత్నమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆనందాన్ని సంతృప్తిని వ్యక్తం చేశారు.కలెక్టర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులూ వర్క్‌షాప్‌లో నైపుణ్యాలను ఆకళింపు చేసుకున్నారు.రెండవ సెషన్‌లో జిల్లాలోని ప్రభుత్వ శాఖల నుండి సుమారు 300 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, మెప్మా బృందాలు, ఐకెపి సీసీలు, ఏపీఎంఎస్ సభ్యులు పాల్గొన్నారు. బెంగళూరుకు చెందిన సాంకేతిక నిపుణుడు సుధాకర్ రెడ్డి వివిధ రకాల మట్టికి తగిన నిష్పత్తిలో ఇసుక, సిమెంట్, సున్నం,నీరు కలపడం ఎలా అన్న విషయాన్ని సవివరంగా వివరిస్తూ ప్రత్యేకంగా జిల్లాలో లభించే మట్టులకు ఏ మోతాదులు సరిపోతాయో వివరించారు. వారు ప్రతి సందేహానికి సున్నితంగా, ఆచరణాత్మకంగా సమాధానాలు అందించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ టెక్నిక్‌ను అర్థం చేసుకుని, స్వయంగా మిశ్రమం తయారు చేసి బ్రిక్స్ తయారుచేయడం ద్వారా నైపుణ్యం సాధించారు. వారు కూడా ప్రాక్టికల్ గా బ్రిక్స్ తయారు చేసి వారి సందేహాలను ప్రాక్టికల్‌గా తీర్చుకోవడం వలన జిల్లాలోని ప్రతి ప్రాంతంలో అవగాహన కల్పించడంలో ఎంతో ఉపయోగపడుతుంది అని పేర్కొన్నారు.ఈ సెషన్‌లోనూ కలెక్టర్ ప్రతి మిషన్ వద్దకు వెళ్లి ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ ప్రోత్సహించారు.అనంతరం ఈ రెండు సెషన్లు పూర్తిగా విజయవంతంగా పూర్తి కావడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లా అధికారులు, విద్యాశాఖ, డిఆర్డిఏ , మెప్మా బృందాలు, మున్సిపాలిటీ సిబ్బంది, ఉద్యోగులు, స్వయం సహాయక బృందాల ఐక్యత, సమన్వయం వలన ఈ వినూత్న కార్యక్రమం ప్రజలలో నూతన శక్తిని నింపిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన అవగాహనతో పాఠశాలల ప్రహరీ గోడలు, వంటగదులు, మూత్రశాలలు వంటి అవసరాలను తక్కువ ఖర్చుతో, పర్యావరణ హితంగా తీర్చవచ్చని స్పష్టంచేశారు.



# విద్యాహక్కు చట్టం 2009ను అమలు చేయాలి

### జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** విద్యాహక్కు చట్టం 2009 ను అమలు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రకారం దేశంలోని 6 నుండి 14 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ప్రైవేటు విద్యాసంస్థలలో 25% రిజర్వేషన్ కల్పించాలని,2009 లో చట్టం చేసినా విద్యాహక్కు చట్టాన్ని ఏ ప్రైవేట్ పాఠశాలలు అమలు చేయడం లేదని ఆరోపించారు. పాలకులే పాఠశాలలు,కళాశాలలు నిర్వహిస్తూ ఉండటం చేత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా రంగానికి అరకొర నిధులు కేటాయించాడం మూలంగా విద్యా రంగం సంక్షోభంలో పడి అట్టడగు వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యాహక్కు చట్టం 2009(ఆర్ టిఈ)అమలు కొరకు దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జున రావు,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవి కుమార్, వంగా రవి శంకర్, పూణెం మురళి, హరికృష్ణ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి : తాండ్ర వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తాండ్ర వెంకటేశ్వర్లు డిమాండ్ చేసారు. స్థానిక కొత్తగూడెం క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికలకు ముందు ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని హామీ ఇచ్చి ఎలక్షన్లు గెలుపొందారన్నారు. ఎన్నికల తర్వాత 42 శాతం రిజర్వేషన్ మీద అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్నాడు. ఇది బీసీలను ముమ్మాటికీ మోసం చేయడం కాబట్టి ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ తరఫున 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అలాగే అన్ని పార్టీలు 42 శాతం రిజర్వేషన మీద ఎన్నికలకు వారి వారి పార్టీలలో రిజర్వేషన్ కల్పించాలని సమావేశం తీర్మానించిందన్నారు. అలాగే తదుపరి కార్యాచరణ కోసం అన్ని రాజకీయ పార్టీలతో, కుల అభ్యుదయ సంఘాల నాయకులతో ఈనెల 29వ తేదీన భారీ



ఎత్తున సమావేశం నిర్వహించాలని ఆ కార్యక్రమానికి అందరూ సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిసి సంఘ జిల్లా అధ్యక్షులు అంకినీడు ప్రసాద్ గౌడ్ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మెట్టెల సైదు బాబు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కౌడగాని శ్రీనివాస్, యాదవ్ తెలంగాణ మాదిగ జేఏసీ నాయకులు మోదుగు జోగారావు, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు చదలవాడ సూరి, కండె మహేష్, రజక సంఘం నాయకులు నాగయ్య, మధు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల పిల్లలకు బి.టెక్. కోర్సులో ప్రవేశం కొరకు దరఖాస్తులు

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా లో పనిచేస్తున్న సింగరేణి అధికారుల, ఉద్యోగుల పిల్లలకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కే.యు. కొత్తగూడెం లలో బి.టెక్ కోర్స్ చేయడం కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఏరియా జియం వి.కృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు జి.యం మాట్లాడుతూ జె.యాన్.టి.యు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని లో అధికారుల పిల్లలకు 18, ఉద్యోగుల పిల్లలకు 18 సీట్లు మరియు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కే.యు. కొత్తగూడెం లలో అధికారుల, ఉద్యోగుల పిల్లలకు 10 సీట్లు కొరకు ఈ క్రింద తెలిపిన వివిధ విభాగాలలో కేటాయించారని తెలిపారు. జె.యాన్.టి.యు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథని మైనింగ్ ఇంజనీరింగ్ – 3/3, సివిల్ ఇంజనీరింగ్– 3/3, మెకానికల్ ఇంజనీరింగ్–3/3 ఎలక్ట్రికల్?ఎలెక్ట్రోనిక్ ఇంజనీరింగ్ –3/3, 5. కంప్యూటర్ సైన్స్ – 3/3, 6. కంప్యూటర్ సైన్స్,ఇంజనీరింగ్ –3/3 కే.యు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కొత్తగూడెం,మైనింగ్ ఇంజనీరింగ్ – 2, కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ –2, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐటి –2, ఎలక్ట్రికల్, ఎలెక్ట్రోనిక్ ఇంజనీరింగ్– 2,



ఎలెక్ట్రోనిక్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ – 2...ఈ దరఖాస్తు చేసుకునే యువతి యువకులకు ఈ క్రింది అర్హతలు కలిగి ఉండాలి. తెలంగాణా రాష్ట్రము నిర్వహించిన 2025–26 ఎంసెట్‌లో ఉ తీ్ ం ్ ్ ల ్ ఉండాలి.దరఖాస్తులో హాల్ టికెట్ నెంబర్, ర్యాంక్ స్పష్టంగా నమోదు చేయాలి.దరఖాస్తు లో 2025ఎం సెట్ మెరిట్ జిరాక్స్ కాపీ సమర్పించాలి. దరఖాస్తులో కుల ధ్రువీకరణ పత్రం, స్థానికం, నాన్, లోకల్ సమర్పించాలి.కౌన్సిలింగ్ సమయంలో ఉద్యోగి ఐ.డి. కార్డును సమర్పించాలి. కౌన్సిలింగ్ లో ఎంపికైన అభ్యర్థులు ప్రవేశ రుసుము చెల్లించాలి.ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తు లను జూన్ నెల 30 వ తేదీ లోపు గని, డిపార్టుమెంట్ అధికారికి అందజేయాలని ఇంచార్జ్ అధికార ప్రతినిధి బి.శ్యామ్ ప్రసాద్ అన్నారు.

## బాల్యమిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని లచ్చ తండాలోఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి తన చిన్ననాటి బాల్యమిత్రులు రూ 50 వేలు ఆర్థిక సహాయం ఆదివారం అందజేసారు. లచ్చ తండా గ్రామానికి చెందిన బానోత్ మంగీలాల్ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా, తన తోటి బాల్య మిత్రులు ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి 2000 టెన్త్ బ్యాచ్ కి చెందిన, తోటి మిత్రులు చలించిపోయి, వాట్సాప్ వేదికగా, ఒకరి ,కొకరు చర్చించుకుని, తమకు తోచిన ఆర్థిక సహాయాన్ని జమచేసి, జమచేసిన రూ 50వేలను కుటుంబ సభ్యులకు అందజేసి, స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని, మనోధైర్యాన్ని ఇచ్చినట్లు తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో బోడ సూర్య, గంగారపు శేషయ్య, భూక్య



రవికుమార్, భూక్య మోహన్, లక్ష్మణ్, బానోత్ శంకర్, తిరుపతి, రాము, శ్రీకాంత్, భూక్య నాగేశ్వరావు, బానోత్ మోహన్ లతోపాటు మిగతా మిత్రులు ఉన్నారు.

# గౌతమ్ బుద్ధ సేవాసమితి ఔదార్యం..

### నిరుపేద మృతదేహానికి అంత్యక్రియలు..





**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)–** మండల పరిధిలోని రంగవారిగూడెం గ్రామానికి చెందిన పెద్ది వెంకటేశ్వరమ్మ అనే మహిళ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రాత్రి మృతి చెందడంతో దహన సంస్కారాల చేయడానికి స్తోమత లేని మృతురాలి కుటుంబం గౌతమ్ బుద్ధ సేవాసమితి బాధ్యులను ఆశ్రయించడంతో వెంటనే స్పందించి మృతదేహానికి దహన సంస్కారాలను ఘనంగా నిర్వహించారు.ఈ క్రమంలోనే గతంలో కరోనా సమయంలో కరోనా సోకి మృత్యువాత పడిన దేహాలకు దహన సంస్కారాలను నిర్వహించిన ఘనత గౌతమ్ బుద్ధ సేవ సమితి సభ్యులకు ఉంది. అజీమ్ టీం పేరిట అనాధ మృతదేహాలకు, నిరుపేద కుటుంబ మృతదేహాలకు స్వచ్ఛందంగా దహన సంస్కారాలను నిర్వహించి పలుఉరి మన్ననలు పొందుతున్నారు. దహన సంస్కారాలు నిర్వహించిన వారిలో గౌతమ్ బుద్ధ సేవా సమితి బాధ్యులు షేక్ అజీమ్, రొయ్యల కుమార్, పాలడుగుల అబ్బులు,షేక్ జాన్ పాషా, తిరుపతిరావు, వాసు బోయిన బాలు, పాల్గొన్నారు.


# నేడు ప్రజావాణి

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** నేడు కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తేష్ వి.పాటిల్ తెలిపారు.ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు.




ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చిన సీతక్క



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) –** కొత్తగూడెం టౌన్ రామవరం ప్రాంతానికి చెందిన వెంపటి ఉప్పలయ్య,పతంగి రాజారాం ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం వారి దశదినకర్మ సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. కన్నీటి పర్యంతమవుతున్న వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజా భక్ష్, రామిళ్ళ మధు, పూర్ణచందర్, నాగరాజు, లక్కీ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక





**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

స్థానిక కొత్త బస్టాండ్ వద్ద జరిగిన సమావేశంలో కొత్త బస్టాండ్ మరియు పాత బస్టాండ్ ఆటో అడ్డ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులు పేర బోయిన మోహన్ రావు , పాల్వంచ కృష్ణ , దేవత్ చిన్ని , రావుల శ్రీనివాసరావు పాల్గొని నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో కార్మికులు ఐక్యంగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు . పాత బస్టాండ్ అడ్డా ప్రెసిడెంట్ గా కొమ్ము ఉపేందర్ , కొత్త బస్టాండ్ అడ్డా ప్రెసిడెంట్ గా జీడి శ్రీనివాస్ , ఉపాధ్యక్షులుగా ఎండీ ఖాన్ , ప్రధాన కార్యదర్శిగా ప్రతాప్ , కోశాధికారిగా కొమ్ము గిరిరాజు , కమిటీ సభ్యులుగా మల్సూర్ ఖాన్ , రాజేశ్వరరావు , ఎస్.కె కాసిం , దుస్సా శ్రీను , ఉపేందర్ , తాజుద్దీన్ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు షకీల్ , సొందు , ఎస్.కె సలీం , వల్లభి మోహన్ రావు , నబి మరియు ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# టి.జీ.ఓ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశంలో పలు అంశాలపై తీర్మానాలపై ఆమోదం




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అసోసియేషన్ మ్యూచివల్ ఎయిడెడ్ కో%-%ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సర్వ సభ్య సమావేశంటీజీవోభవనంలో జిల్లా అధ్యక్షులు కట్టా కిషోర్ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఏజెండాలోనే పేర్కొన్న అంశాలను సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాన చేయడం జరిగింది. అందులోని ముఖ్య అంశాలు. హౌస్ బిల్డింగ్ సొసైటీ మెంబర్షిప్ ని వెంటనే తీసుకోవాలని, హౌస్ బిల్లింగ్ సొసైటీలో కల్పించే సదుపాయాలను గురించి చర్చించడం జరిగింది,పైన తెలియజేసిన ఏజెండా అంశాలను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో జిల్లాలో ఉన్న గెజిటెడ్ అధికారులకు ఇండ్ల స్థానంలో ప్లాట్లు కల్పించుటకు రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ కోరడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో ఉన్న గెజిటెడ్ ఉద్యోగులకు అవకాశం కల్పించాలని తెలియజేయడం జరిగిందన్నారు. ఎస్బిఐ బ్యాంకు ద్వారా లోన్స్ సౌకర్యం కల్పించాలని హైదరాబాద్ స్థాయిలో గెటెడ్ కమ్యూనిటీ ఎలా ఉంటదో అలాగే ఖమ్మంలోని గెజిటెడ్ ఉద్యోగులకు కల్పించాలని తెలియజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో టి.జీ. ఓ జిల్లా అధ్యక్షులు టి.జీ. ఈ జేఏసి కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కార్యదర్శ మోదుగ వేలాద్రి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు టి.జీ. ఈ జే. ఏ.సి జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు కార్యదర్శి బుల్లెట్ శ్రీనివాస్ టి.జీ.ఓ అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ సొసైటీ డైరెక్టర్స్ మహేష్ బాబు శ్రీమతి సుధారాణి డాక్టర్ సంజయ్ ట్రెజరర్ రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్టపింజర రామయ్య సూరంపల్లి రాంబాబు హరీష్ జహీరుద్దీన్ పుష్పరాజ్ వివిధ డిపార్ట్మెంట్స్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## మంత్రి వివేక్ ను అభినందించిన లింగాల గుంతేటి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధి భూగర్భ గనుల శాఖ మాత్యులు వివేక్ వెంకటస్వామిని హైదరాబాదులో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మాల మహానాడు సీనియర్ నాయకులు గుంతెటి వీరభద్రం మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కొరివి దయానంద్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మెట్టు వెంకటేశ్వర్లు అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొరివి భాస్కర్ ఉపాధ్యాయ సంఘం నేత గుంతెటి వసంతరావు అంబడపూడి పేతురు పంజా నరసింహారావు ఎర్ర గంగాధర్ సాలే నితీష్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు వెంకటస్వామి వారి కుమారులు వివేక్ వినోద్ వంశీకృష్ణ లు దళితుల చైతన్యానికి పేద ప్రజల కోసం నిరంతరం సేవలందించడం అభినందనీయమని నాయకుల పేర్కొన్నారు.

## విద్యార్థినికి స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత



**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 22 :**

మండల పరిధి యజ్ఞరాయణపురం గ్రామానికి చెందిన కంచెపొగు అఖిల రమేష్ (లేటు) పులిపాటి ప్రసాద్ నర్సింగ్ కళాశాలలో నర్సింగ్ రెండవ సంవత్సరం విద్యను అభ్యసిస్తూ ఉన్నది అఖిల పెద్దమ్మాయి, ఈమె ఇంటర్ చదువుతున్న సమయంలో అఖిల తండ్రి గుండె పోటుతో మరణించారు, తండ్రి మరణంతో కుటుంబం ఆర్థికంగా దిక్కుతోచని పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అఖిల చదువు ఆర్థిక పరిస్థితి వలన ఆగిపోయే పరిస్థితుల్లో స్ఫూర్తి ఫౌండేషన్ వారు చేసే ఆర్థిక సహాయ కార్యక్రమాలను చూసి ప్రతినిధి వరకా రామారావు ని అఖిల సంప్రదించటం జరిగిందని వెనువెంటనే స్పందించిన వరకా రామారావు వీరి పరిస్థితిని గమనించి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ వ్యాల్ కి వివరించడంతో వెంటనే అఖిల చదువుకు సంవత్సరానికి అయ్యే ఫీజు రూ 60,000/- చెక్ ను రామారావు ద్వారా విద్యార్థికి స్ఫూర్తి ఆఫీస్ నందు ఆదివారం అందించటం జరిగింది. ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన స్ఫూర్తి ఫౌండేషన్ ధాతలకు అఖిల కుటుంబికులు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వనం వెంకటేశ్వరరావు మాతృమూర్తికి నివాళులర్పించిన పాత్రికే మిత్రు లు



**వైరా సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా మన తెలంగాణ బ్యూరోచీఫ్ ఇంచార్జ్ వనం వెంకటేశ్వరరావు మాతృమూర్తి వనం లక్ష్మి 78 సంవత్సరములు అనారోగ్యంతో నల్గొండ జిల్లా నల్లగొండలో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినారు విష యం తెలుసుకున్న ఖమ్మం జిల్లా పాత్రికేయ మిత్రు లు ఆమె పార్థివ దేహం పై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు కార్యక్రమంలో వైరా మన తెలంగాణ నియోజకవర్గ ఇన్చార్జి సూతకాని శ్రీకాంత్. వైరా నియోజకవర్గసూర్య రిపోర్టర్ సయ్యద్ అతావుల్లా, ఖమ్మం జిల్లా పోస్ట్ న్యూస్ బ్యూరో చీఫ్ నాగేశ్వరరావు, మన తెలంగాణ చింతకాని రిపోర్టర్ పెరిక నాగేశ్వరరావు, బుర్రీశ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు

## ప్రపంచ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం - అవగాహన ర్యాలీ

### ఇన్స్పెక్టర్ మోహన్ బాబు





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియో గం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని ఖమ్మం త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...వ ాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వలభవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.

## మాదకద్రవ్యాల అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలి

### -బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న అన్నారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలని, అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వలభవిష్యత్తుకు పునాది వేయాలని అన్నారు.

## యడ్లపల్లి సంతోష్ రాజకీయంగా ఎంతో ఎదిగిన వ్యక్తి..

## చిన్న పల్లె టూరు జిల్లా కేంద్రం వరకు రాజకీయాల యాలను కొలిక్కిపంచుకున్నాడ..

**సింగరేణి(కారేపల్లి జూన్ 22)**

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కారేపల్లి మండలం మాణిక్యారం గ్రామానికి చెందిన యడ్లపల్లి సంతోష్ నియమితుల య్యారు. ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సమావేశం లో యడ్లపల్లి సంతోష్ ని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించారు.



జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను విబ్, జాతీయ ఇంచార్జీ కృష్ణ అల్లవారు ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్ సూచన మేరకు నియామకం జరిగినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి, జిల్లా, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అంచలంచలుగా ఎదిగి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన యడ్లపల్లి సంతోష్ ను మాణిక్యారం గ్రామస్తులతో పాటు, మండల ,జిల్లా ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు అభినందించారు.

**యడ్లపల్లి సంతోష్ రాజకీయ ప్రస్థానం**

2012 - 2014 ఎన్ ఎస్ యు ఐ ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ గా, 2014 - 2018 ఎన్ ఎస్ యు ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. 2018 - 2020 ఎన్ ఎస్ యు ఐ నేషనల్ సెక్రెటరీ, 2020-2024 ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేశారు. తన సేవలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.దాంతో యూత్ కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి, స్వీట్స్ పంచి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ జాతీయ నాయకత్వానికి, రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి సాధ్యమైనంతవరకు కృషి చేస్తానని, యూత్ కాంగ్రెస్ సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో అండగా నిలిచిన జిల్లా యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సింగరేణి గ్రామంలో మాదకద్రవ్యాలపై పోలీసుల అవగాహన..

### -యువత భాగస్వామ్యంతో డ్రగ్స్ రహిత సమాజం- ఎస్సై బైరు గోపి

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లిజూన్ 22) సింగరేణి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం మాదకద్రవ్యాలపై అవగాహన నిర్వహించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని కారేపల్లి పోలీసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి ఎస్ఐ బైరు గోపి మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం అనేది వ్యక్తిగతంగానే కాకుండా కుటుంబం, సమాజం మరియు దేశం పైన కూడా ప్రతికూల ప్రభావాన్ని కలిగిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా నైతిక విలువలు అలవర్చుకొని ఉజ్వలభవిష్యత్తుకు పునాది వేసుకోవాలని పిలుపునిచ్చారు.

# వర్షపు చినుకుతో చిగురించిన ఆశలు

### – పెనుబల్లి మండలం వ్యాప్తంగా ఓ మోస్తారు వర్షం ,- అన్నదాత ముఖాల్లో ఆనందం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండల వ్యాప్తంగా శనివారం రాత్రి, ఆదివారం ఒక మోస్తారు వర్షం కురి సింది. పెల్లి బండి మండల రైతాంగ అశ లు చిగురించాయి. ఈశాన్య ఋతుపవనాలు సంవత్సరం ముందుగానే ప్రవేశించాయన్న వాతావరణ శాఖ సమాచారంతో పత్తి, మిర్చి, రైతులు దుక్కి దున్ని విత్తనాలు నాటారు. జూన్ నెల ప్రవేశించి 15 రోజులు దాటుతున్న వర్షాలు కురవక పోవడంతో పెట్టుబడి పెట్టి విత్తనాలు నాటిన రైతన్నలు ఆందోళన చెందారు. వరి పొలాల్లో వరి సాగు రైతులు నార్లు పోసి వర్షం కోసం ఆకాశవైపు చూశారు. పెట్టిన పెట్టుబడి నష్టపోయి మరలా వ్యవసాయ పనులకు పెట్టుబడి పెట్టవలసిన పరిస్థితి ఏర్పడి ఆర్థిక భారం మోయవలసి వస్తుందేమోనని దిగులు చెందుతున్న తరుణంలో శనివారం రాత్రి ఆదివారం కురిసిన ఓ మోస్తారు వర్షం ప్రస్తుతానికి అన్నదాతలకు ఊరట లభించింది. వాతావరణం మెగాకృతమై ఉండడంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని రైతు ఆశ పడుతున్నాడు. కాలం సరిగ్గా చూసి రైతు పెట్టుకున్న ఆశలు అడియాసలే కాకుండా వర్షాలు మెండుగా కురుస్తాయని ఆశించి రైతన్నలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

## అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### – సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం

**వైరాసూర్యామేజర్ న్యూస్ః-**





వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ భీంరావ్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన దారుణ ఘటనను సీపీఐ(ఎం) వైరా డివిజన్ కమిటీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రత్యేకించి ఆయన ముక్కు, చూపుడువేలు భాగాన్ని కావాలని లక్ష్యంగా చేసుకుని ధ్వంసం చేయడం అనాగరిక చర్యగా భావించాలని, సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం పేర్కొన్నారు.అంబేద్కర్ సాహెబ్ భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయం, సమానత్వానికి మార్గదర్శకుడిగా నిలిచిన గొప్ప వ్యక్తి. అలాంటి మహానేత విగ్రహాన్ని ధ్వంసం చేయడం ఒకరిని కాదు దేశప్రజాని -్వామ్యాన్ని, దళితులమనోభావాలను, సమానహక్కులను కించపరచడమే. సీపీఎం వైరా డివిజన్ కమిటీ ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ, ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు, ప్రభుత్వాన్ని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.



## వెంకటయ్య కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

**సూర్యప్రతిని ఖమ్మం**

రఘునాథపాలెం మండలం రేగులచెలక గ్రామానికి చెందిన కేతినేని వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.

## గంజాయి విక్రయదారులు అరెస్ట్....

### -తిరుమలాయపాలెంలో కేజీ గంజాయి పోలీసుల స్వాధీనం చేసుకున్నారు.

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



తిరుమలయపాలెంలో ఒడిశా రాష్టం నుంచి గంజాయి తీసుకువచ్చి ఓ వ్యక్తిని తిరుమలయపాలెం పోలీసులు అరెస్ట్ చేశారు. మరిపెడ మండలం గ్యామతండకు చెందిన ఆటో డ్రైవర్ లూనావత్ ప్రవీణ్ కుమార్ అలియాస్ తాజ్ ఒరిస్సా నుండి మోటార్ సైకిల్ పై కేజీ గంజాయితో వెళ్తున్నాడు. కొక్కిరేణి స్టేజి వద్ద ఎస్సై కూచిపూడి జగదీష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేస్తూ ఉండగా తాజ్ అనుమానస్పదంగా కనిపించాడు. దీంతో ఆయన వద్ద పరిశీలించగా కేజీకి పైగా ఎండు గంజాయి లభించింది.

## ఇంటికో మనిషి శాఖకో బండితో కదలిరండి...

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**



ఈనెల 26వ తేదీన పెద్దతండాలో నిర్వపి -ంచనున్న సిపిఐ 14వ మండల మహాసభకు ఇంటికో మనిషి... శాఖకో బండి...చొప్పున కామ్రేడ్స్ కదలి రావాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డులో మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ మహాసభ ఉదయం తొమ్మిది గంటలకు ప్రారంభం కానుంది అన్నారు. దీనికి పలువురు రాష్ట్ర జిల్లా నాయకులు హాజరు అవుతారన్నారు. కావున కామ్రేడ్స్ పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, మండల సమితి సభ్యులు దండి రంగారావు , వెంపటి సురేందర్, 30వ డివిజన్ కార్యదర్శి బియ్యాల రాజు, 31వ డివిజన్ సహాయ కార్యదర్శి మేళ్లచెరువు రవి పాల్గొన్నారు.

# ఘనంగా దేవరపల్లి పట్టాభిరామ్ జన్మదిన వేడుకలు

**-రక్తదానం చేసిన 150 మంది యువకులు**

**-పలు ప్రభుత్వ ప్రైవేటు దావఖానాలలో రోగులకు పండ్లు రొట్టె పాలు స్వీట్స్ వితరణ**

**- 40 మంది పేద పిల్లల కు భోజన వసతి ఏర్పాటు**

**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 22 :**
మండల పరిధి లింగాల గ్రామానికి చెందిన డి పి ఆర్ ట్రస్టు చైర్మన్ (అధినేత) తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రధాన అనుచరులు తెలంగాణ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్ 38వ జన్మదిన వేడుకలను పట్టణంలో మధిర రోడ్డులో గల డి యన్ పీ ఫంక్షన్ హాల్ లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు అభిమానులు నడుమ ఆదివారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అందులో భాగంగా పట్టాభిరామ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టాభిరామ్ తల్లిదండ్రులు అయినటువంటి దేవరపల్లి నాగప్రసాద్ అరుణ దంపతులు చేతుల మీదుగా బారీ కేక్ ను కట్ చేసి స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు అనంతరం పట్టాభిరామ్ జన్మదిన సందర్భంగా యువకులు సుమారుగా 150 మంది ఖమ్మం సంకల్ప తలసీమియా సొసైటీ వారి ఆధ్వర్యంలో రక్తదానం చేశారు అలానే కాకుండా పట్టణంలో ప్రభుత్వ ప్రైవేటు ధావఖానాలలో రోగులకు పళ్ళు పాలు స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు అటు పిమ్మట పట్టాభిరామ్ జన్మదిన సందర్భంగా పట్టణంలో చంద్రుపట్ల రోడ్డులో గల సీ డీ ఐ కార్యదర్శి పాస్టర్ యునోష్ ఆధ్వర్యంలో 40 మంది పేద పిల్లలకు ఉచిత భోజనాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో లింగాల మాజీ గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణ నాగప్రసాద్ దంపతులు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ లక్కినేని రఘు మండల బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రముఖ ప్రతాప్ ల్యాబ్ అధినేత పెడకంటి రామకృష్ణ మాజీ జడ్ పీ టీ సీ సభ్యులు మేకల కృష్ణ పెద్ద బోయిన మల్లేశ్వరరావు కల్లూరు సొసైటీ అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు దేవరపల్లి భాస్కరరావు భాణోత్ కృష్ణ దేవరపల్లి కృష్ణ చైతన్య షేక్ కమ్మిమట్టూరు స్టాలిన్ మాజీ ఎంపీటీసీ సభ్యులు వేము కృష్ణ కళ్యాణ్ కిషోర్ మనోరమ ఈవెంట్స్ యువ అధినేత ఏపూరి హరీష్ రాము



చారి బ్రదర్స్ దేవరపల్లి వెంకట్రావు మానుకొండ సురేష్ చావా శ్రీనివాస్ మట్టూరు రాజేష్ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్ కాటేపల్లి రజనీకాంత్ వై యన్ పురం మాజీ గ్రామ సర్పంచ్ రావి సూర్యనారాయణ రావు ముచ్చవరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు సరాబు వెంకటేశ్వరరావు మోర్తాల పిచ్చిరెడ్డి మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు శీలంశెట్టి కిరణ్ కుమార్ మాజీ మేజర్ గ్రామపం చాయతీ వార్డు సభ్యులు దార్ల నరసింహారావు ఇర్ఫాన్ యువకులు రాజా మౌర్య చంద్ర మరీదు మురళీ సాయి మాధవ్ ఇజాజ్ జహీర్ అబ్దుల్ బాలు నాయక్ పట్టాభిరామ్ అభిమానులు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని విరగగొట్టినదుండగులను శిక్షించాలి

**-సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు ప్రభుత్వానికి డిమాండ్:**

**వైరాసూర్యమేజర్ న్యూస్‌బీ-**



వైరా మండల పరిధిలో గల సిరిపురం (కనిగిరి) గ్రామంలో అంబేద్కర్ విగ్రహంకు గల ముక్కు, చేతివేళ్లు భాగాలను గుర్తుతెలియని దుండగులు విరగగొట్టారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న సిపిఎం వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిపిఎం సిరిపురం గ్రామ కార్యదర్శి నల్లమల కోటేశ్వరరావు సిరిపురం లో గల అంబేద్కర్ విగ్రహాన్ని, ఇరగకొట్టిన భాగాలను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మన రాజ్యాంగ నిర్మాత అయిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని దుండగులు విరగొట్టడం హేయ మైనా చర్యని ఇలాంటి చర్యలను సమాజంలో గల ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. అంబేద్కర్ విగ్రహభాగాలను విరగగొట్టిన దుండగులు ఎంతటి వారైనా వెంటనే పట్టుకొని శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఇలాంటి దుండగులచర్యల వలన గ్రామాల్లో శాంతిభద్ర తల సమస్యలు ఉత్పన్నమవుతాయని పోలీస్ శాఖ వెంటనే దుండగులను పట్టుకొని శిక్షించాలని తద్వారా శాంతిభద్రతల సమస్య రాకుండా చూడాలని కోరారు. మండలంలో ఎలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పోలీస్ శాఖ వారు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ విగ్రహాన్ని సందర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ నాయకులు పూర్ణ కంటి రామారావు, పూర్ణ కంటి నాగేశ్వరరావు, ఎస్సీ ఎస్టీ నాయకులు ఓర్సు శ్రీనివాసరావు, సోషల్ వర్కర్ షేక్ లతీఫ్, అడ్వకేట్ గుడిసె అనిల్ కుమార్, తడికమళ్ళ లక్ష్మయ్య, షేక్ భాషా మియా తదితరులు పాల్గొన్నారు.

# దశ దీన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఆదివారం స్థానిక ఏం అర్ గార్డెన్ లో గౌరీగూడెం గ్రామ మందపాటి ముత్తా రెడ్డి మనవడు కీ "శే"లు బండి మార్ధవ్ వెంకటేశ్వర్ రెడ్డి దశ దీన కర్మ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయా నంద్ పాల్గోని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, పట్టణం మాజీ కౌన్సిలర్స్, సత్తుపల్లి మండలం, పట్టణ, గౌరీగూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతిని కుటుంబానికి అండగా నిలిచిన గుంపెళ్లగూడెం వాసులు

**-ఆపద కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఊరి ఉద్యోగులు...**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూన్22)గ్లోబలైజేషన్ సమాజంలో సమిష్టితత్వం సన్నగిల్లుతున్న తరుణంలో కారేపల్లి మండలం గుంపెళ్లగూడెం వాసులలో మానవత్వం పరిమళిస్తోంది. గ్రామంలో ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన యువకుడు బాదావత్ వీరన్న కుటుంబానికి గ్రామ ప్రజలు, యువత, గ్రామ ఎంప్లాయిస్ ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. వీరన్న ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని గ్రామంలో యువత విరాళాల సేకరించి రూ. 46,500 నగదును సేకరించి అందించగా, గ్రామ ఎంప్లాయిస్ తమ వంతుగా మరో రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామంలో అనారోగ్యం తో బాధపడుతున్న కాంతి కి గ్రామ ఉద్యోగ యూనియన్ తక్షణ సహాయంగా 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవల మరణించిన భూక్యా బాలు కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఏ ఒక్కరు ఆపదలో ఉన్నా, అనారోగ్యం పాలైనా, మరే ఇబ్బందుల్లో ఉన్నా, గ్రామ ప్రజలు, ఆ ఊరి ఎంప్లాయిస్ తక్షణమే స్పందించి, తమ వంతు సహాయం అందిస్తూ ఆపదబంధులుగా నిలుస్తున్నారు. వారి దాతృత్వానికి, సేవాభావానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# భక్తాంజనేయ స్వామి ఆలయానికి భూమి పూజ చేస్తున్న డాక్టర్ మట్టా దయానంద్



**కల్లూరు సూర్య న్యూస్ జూన్ 22 :**
మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో ఆదివారం భక్తాంజనేయ స్వామి ఆలయ సన్నిధికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ భూమి పూజ చేశారు ఇట్టి ఆలయ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని మట్టా వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంతో పాల్గొన్నారు.

# సీపీఐ జూలూరుపాడు మండల కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

## -కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, -సహాయ కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా ఎన్నిక







**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**
జూలూరుపాడు మండల సిపిఐ పార్టీ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.మండల కార్యదర్శి గా గుండెపిన్ని వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శిగా ఎస్కె నాగుల్ మీరా ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 25 మంది కార్యవర్గ సభ్యులను 71 మంది కౌన్సిల్ సభ్యులను పూర్తి స్థాయిలో ఎన్నుకున్నారు.అనంతరం మండల సమావేశం సిరపురపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు.నూతనంగా ఎన్నికైన వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కొరకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత పత్తి మార్కెట్ యార్డును నిర్మించాలని, అర్హులైన నిరుపేదలకు రాజకీయ జోక్యం లేకుండా అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.మండల కేంద్రంలో ప్రభుత్వ ఇంటర్,డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిహెచ్ సి గా అప్ గ్రేడ్ చేసి తగు వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పోనేకంటి వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, గుండెపిన్ని మధుసూదన్ రావు, వల్లమల్ల సామేలు, చిమట ముత్తయ్య, కంచర్ల రాఘవేంద్రరావు,ఎస్కె చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరసిద్ధి వినాయక మందిరం 8.వార్షికోత్సవం



**వైరా సూర్యమేజర్ న్యూస్::**
వరసిద్ధి వినాయక మందిరం లో మందిరం ఎనిమిదో వార్షికోత్సవం అత్యంత ఘనంగా భక్తుల మధ్య జరిగింది ఆదివారం ఉదయం 9 గంటలకు స్వామివారికి పంచామృత నవరసపల అభిషేకాలు గోపూజలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గోత్రనామాలతో పూజ లు నిర్వహించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు అనంతరం మందిరంలో శ్రీ వాసవి నటరాజ బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్ర సాద కార్యక్రమం నిర్వహించారు మహా అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు రెండు వేల మందికి పైగా అన్న ప్రసాదం స్వీకరించారు అన్న ప్రసాద కార్యక్రమాన్ని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు ఏపూరి రాజారావు ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు అనంతరం మందిరంలో భగవద్గీత కంఠస్థ పోటీల్లో బంగారు పతకం సాధించిన మహిళలను మందిర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వరసిద్ధి వినాయక మందిరం చైర్మన్ పుప్పాల అనంతరామయ్య సెక్రెటరీ రంగా సత్యనారాయణ షిరిడి సాయిబాబా మందిరం కోశాధికారి లగడపాటి బోస్ మాదినేని దుర్గాప్రసాద్ రాయపూడి వెంకటేష్ నల్లమోతు లక్ష్మీనారాయణ పుప్పాల వెంకటేశ్వర్లు పాశంశ్యామ్ చర్ల పుల్లయ్యరాయపూడిం జినివేముల పణిరాయపూడి ఉష చింత నిప్పు సంధ్య మరియు వాసవి నటరాజ కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు

## -మణుగూరు సిఐ నాగబాబు



**మణుగూరు, సూర్య( మేజర్ న్యూస్)–**
న్యూస్ మండలంలోని బుగ్గ గ్రామంలో మణు గూరు పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ రోహిత్ ఆదేశాల మేరకు విలేజ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించారుఈ సందర్భంగా మణుగూరు సిఐ నాగబాబు మాట్లాడుతూ, గ్రామస్తులు ఎట్టి పరిస్థితుల్లోనూ మావోయిస్టులకు సహకరించకూడదని స్పష్టం చేశారు. అభివృద్ధికి అడ్డుగా మారే అసాంఘిక శక్తులకు సహకరించడం వల్లే యువత ఆవిరైపోతున్నారని ఆయన అన్నారు. ప్రజలు ప్రభుత్వానికి సహకరించి గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలనిఆయన కోరారు. యువత విద్య ద్వారానే ఉన్నత స్థాయికి చేరవచ్చని, చదువులపై దృష్టి పెట్టాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు, అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మణుగూరు ఎస్ఐ రంజిత్ పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# అశ్వాపురం తహసిల్దార్‌గా మణిదర్



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–**
అశ్వాపురం మండల రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహించిన రాజారావు బదిలీ కావడంతో. నూతన తాసిల్దార్ గా భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఎల్.టి. ఆర్ డిటిగా విధులు నిర్వహిస్తున్న మణిధర్ నీ అశ్వాపురం రెవెన్యూ కార్యాలయానికి ఎఫ్.ఏ.సి.గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన గతంలో అశ్వాపురం మండల డి టి డిప్యూటీ తహసిల్దార్ గా రెండు సంవత్సరాలు పాటు పనిచేశారు.

# ఘనంగా బూర్గంపాడు జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనము







**బూర్గంపాడు...– సూర్యమేజర్ న్యూస్::**
ఆదివారం ఎస్ జేపీమ్ బూర్గంపాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1988–90ఇంటర్ మీడియట్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమావేశం ఘనంగా జరిగింది. జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాలు నుండి విద్యార్థులు తరలివచ్చారు 35 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు గత జ్ఞాపకాలను పంచుకున్నారు ఉదయం కాలేజీలోని సరస్వతి మాతాకు పూలమాల వేశారు ఆ తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ప్రారంభించారు 1988 90 బ్యాచ్ జూనియర్ కళాశాల విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు నలజాల వెంకటరావు అధ్యక్షతన పూర్వ విద్యార్థులు సమావేశమై కళాశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తీర్మానించారు పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు రాబోయే కాలంలో కూడా జరపాలని నిర్ణయించారు ఈ బ్యాచ్ లోని పూర్వ విద్యార్థుల సమాచారాన్ని మరింతగా పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళన సమావేశంలో అప్పటి విద్యార్థి సంఘం నాయకులు నలజా ల వెంకటరావు, తోటా కోటేశ్వరరావు, రెడ్డెం నరసింహారెడ్డి ఉమామహేశ్వరరావు రామ్ లాల్, గోనె రామారావు పి వెంకటేశ్వర్లు రాజ్యలక్ష్మి కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు అనంతరం పూర్వ విద్యార్థి సంఘ నాయకులందరినీ ఘనంగా సన్మానించారు తమకు చదువు నేర్పిన గురువులకు కృతజ్ఞతలు తెలిపారు

# ఎమ్మెల్యే జారే దంపతులకు వివాహ వార్షికోత్సవ

## శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–**
నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ వరలక్ష్మీ దంపతుల ఆదివారం వివాహ వార్షికోత్సవ సందర్భంగా నియోజకవర్గంలోని ఆయన అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జారె ఆదినారాయణ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారిని జారె ఆదినారాయణ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ క్రమంలోనే పెళ్లిరోజు జరుపుకుంటున్న దంపతులు నిత్యం ఆయురారోగ్యాలతో, ఉండాలని అభిమానులు కోరుకున్నారు.

# యాదవులను నిర్లక్ష్యం చేస్తే గుణపాఠం తప్పదు

## -గొర్రెల పెంపకం దారుల సమావేశంలో యాదవ సంఘం నాయకుల డిమాండ్





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లాలోనే కాకుండా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు యాదవులు కీలక పాత్ర వహించారని, ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు గా రాష్ట్ర ప్రభుత్వం యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కలిగించకుండా మొండి చేయి చూపించిందని, భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలోగాని, జిల్లా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలోగాని యాదవులను నిర్లక్ష్యం చేస్తే తగిన గుణపాఠం తప్పదని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అఖిలభారత యాదవ మహాసభ మరియు జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో గొర్రెల సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం జిల్లా గొర్రెలు పెంపకం దారుల సంఘం నాయకులు మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం నాడు ఖమ్మం బైపాస్ రోడ్ లోని స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా 1992- 93 లో గొర్రెల సంఘాలను ఏర్పాటు చేసింది, యాదవులకు గొర్రెల మేకల పెంపకం దారుల ఫెడరేషన్ ఏర్పాటు చేసింది, ఫెడరేషన్ కు నిధులు సమకూర్చింది తద్వారా ఎన్సిడిసి స్కీమును, తదితర స్కీములను ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, గతంలో యాదవులను గుర్తించి రాజకీయ ప్రాధాన్యత కల్పించింది కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, మళ్లీ ఇప్పుడు ఏర్పాటైన రేవంత్ రెడ్డి ప్రభుత్వం యాదవులను తప్పక గుర్తిస్తుందని, యాదవులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని సభాముఖంగా కోరారు. జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కురుమ సంఘంఅధ్యక్షులు చిన్నం మల్లేష్, ప్రధాన కార్యదర్శి పగడాల మధు, జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దుబాకుల శ్రీనివాస్, బిజెపి జిల్లా నాయకులు అల్లిక అంజయ్య యాదవ్, మేకల నాగేశ్వరరావు లతో పాటు సమావేశమంతా దాదాపు 30 సంవత్సరాలు పైబడి జిల్లా గొర్రెల సంఘాలను యాదవులను అభివృద్ధి పరుస్తూ చైతన్యం కలిగించిన మల్లిబాబు యాదవ్ కు రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి కల్పించాలని ఏకవాక్య తీర్మానంతో డిమాండ్ చేశారు. యాదవులే రాజకీయ నిర్ణేతలుగా ఉండాలని, యాదవులు కురుమలు రాజకీయాలు వర్గాలు కతీతంగా ఏకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని, గతంలో డిసిసిబి చైర్మన్ లాంటి పదవులు వచ్చాయంటే మనందరి ఐక్యత వలన సాధ్యపడిందని, ఇప్పుడు కూడా గొర్రెల సంఘాల హక్కుల కొరకు రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని వక్తలు పిలుపునిచ్చారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, కార్పొరేషన్ పరిధిలోని యాదవులకు గొర్రెలకు బదులు పాడి గేదెలు మంజూరు చేయాలని, ఎన్సీడీసీ ఎస్ ఆర్ డి పి స్కీమును పునరుద్ధరించాలని, గొర్రెల మార్కెట్ యార్డ్ కొరకు కేటాయించిన స్థలమును అభివృద్ధి పరచాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని పలు డిమాండ్లు చేశారు. ఈ సందర్భంగా గొర్రెల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శిగా మేకల నాగేశ్వరరావు, మండలాల అధ్యక్షులు గా నేలకొండపల్లి - మల్లెబోయిన ఉపేందర్, రఘునాథపాలెం- మంద నాగేశ్వరరావు, తిరుమలాయ పాలెం- మేకల సైదులు, ఖమ్మం రూరల్ -మెండె వెంకటేష్, గోపరాజు యాదవ్, వర్దబోయిన నరసింహారావు- ఏన్కూరు, మద్దిబోయిన పంపాద్రి - తల్లాడ, ఎనుముల రాము - కల్లూరు, పదిమల నరేష్- కొణిజర్ల, జెట్టి రామారావు - వేంసూరు, క్రరి కుటుంబరావు- పెనుబల్లి అదేవిధంగా తదితర మండలాలకు అధ్యక్ష నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల వెంకటేశ్వర్లు, చంద్రకాని గట్టయ్య, తెల్లబోయిన రమణ, గూడే భద్రయ్య, మల్లె పోయిన శ్రీనివాస్,తుప్పాటి. రవికుమార్, , ఎనుముల రుక్మిణి, కనక బండి విజయలక్ష్మి, నూకల సైదులు, మొరిమేకల కోటయ్య, సత్తి వెంకన్న,బట్ట కోటేశ్వరరావు, జోనబోయిన పాపయ్య, మారుతి ఎట్టయ్య, బండారు రాములు తదితర గొర్రెల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ

## -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రైతుల ఖాతాల్లో ఇప్పటి వరకు 373 కోట్ల 82 లక్షల రైతు భరోసా నిధులు జమ చేసామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 3 లక్షల 53 వేల 794 మంది రైతుల ఖాతాల్లో మొత్తం 436 కోట్ల 84 లక్షల 65 వేల 365 రూపాయలు జమ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 3 లక్షల 26 వేల 349 మంది రైతులకు 373 కోట్ల 82 లక్షల 71 వేల 666 రూపాయలను రైతు భరోసా వానాకాలం-2025 క్రింద రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కేతినేని వెంకటేశ్వర్లు గారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

## - ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్...**

రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామం నందు ఇటీవల అనారోగ్యంతో మరణించిన నామా వెంకటేశ్వర రావు మామగారైన కేతినేని వెంకటేశ్వర్లు గారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ & ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు సూదన్.ఈ కార్యక్రమం లో నున్నా శ్రీనివాస్, కొర్లపాటి రామారావు, మాదంశెట్టి హరిప్రసాద్, నున్నా వెంకటేశ్వర్లు, తోట వెంకటేశ్వర్లు, చెరుకూరి బిక్షమయ్య, నల్లమోతు వెంకటేశ్వర్లు, దొండపాటి వెంకటేశ్వర్లు, నున్నా గోరీ శంకర్, నున్నా రమేష్, చలమల రామ కృష్ణ, పైడిముక్కల వెంకటేశ్వర్లు, కలకోట వెంకటేశ్వర్లు, కొర్లపాటి రవి, చుంచు విజయ్ కుమార్,చావా శ్రీనివాస రావు నాయకులు పాల్గొన్నారు.

# విద్యాలయాలు ఫ్యాక్టరీలు.

## -రజతోత్సవ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

విద్యాలయాలు విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే కర్మగారాలని ప్రభుత్వ రిక్కాబ్ బజార్ హై స్కూల్ పూర్వ ఉపాధ్యాయులుఅన్నారు.వృత్తి రీత్యావ ఉద్యోగంలో ఉన్న విలువలతో కూడిన నిబద్ధతతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆదివారం ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న రిక్కాబ్ బజార్ ఉన్నత పాఠశాలలో (1999-2000) వ సంవత్సరంలో టెన్త్ క్లాస్ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు 25 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న నేపథ్యంలో రజతోత్సవ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను,ప్రస్తుతజిరిక్కాబ్ బజార్ స్కూల్ హెడ్మాస్టర్ శాంతాలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించి,వారిచేజి జ్యోతి ప్రజ్వలన గావించి...జ్ఞాపికలను అందజేసి శాలువతో ఘనంగా సత్కరించుకోవడం జరిగింది.పూర్వ విద్యార్థులు గత జ్ఞాపకాలను,టీచర్ల బోధనను గుర్తుచేసుకుని నెమరువేసుకున్నారు.బిజీ జీవితంలో ఒకరిని ఒకరు కలుసుకోలేని తమనుజికకే వేదికపై చేర్చిన పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఈసందర్భంగా టీచర్లు పూర్వ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ...తాము పాఠాలు నేర్పిన స్టూడెంట్స్ వివిధ హోదాలలో ఉన్నత స్థానంలో ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో కూడా ఆర్థికంగా వెనుకబడిన స్టూడెంట్స్ కు చేయూత కల్పించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్టూడెంట్స్,టీచర్లు తమకు రిక్కాబ్ బజార్ స్కూల్ తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీచర్లు సైదులు, రావూఫ్,సుధాకర్,ఉస్మాన్ అలీ,శోభా రాణి, బసవయ్య,నాగయ్య,మాధవి, రత్నకుమారి,రజిని, వి.శ్రీనివాసరావు,చర్ల శ్రీనివాసరావు,కృష్ణ మోహన్, శేఖర్,రవి కుమార్,శర్మ,శివ నారాయణ రెడ్డి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు .....

## -రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.
## -ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కృషి.
## -ఏదులాపురం మునిసిపల్ పరిధిలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన.
## - అక్క ఇల్లు రాలేదని బాధపడకండి, రెండో విడతలో మంజూరు చేపిస్తా.,-మంత్రికి బొకే ఇచ్చి ఆహ్వాని ఆహ్వానించిన వజ శ్రీనివాసరావు.



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

అర్హులైన పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఏదులాపురం మునిసిపల్ పరిధిలో ఆదివారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఏదులాపురం మున్సిపల్ ప్రాంతం నాయుడుపేట జంక్షన్ వద్ద రూ. 4 కోట్ల రూపాయలతో ఖమ్మం - మహబూబాబాద్ నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు, పెద్దతండ గ్రామంలో ఖమ్మం - సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ యోగానంద సాయి ఆశ్రమం చల్లపల్లి గార్డెన్ వరకు రూ. కోటీ 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గుదిమళ్ల వాటర్ ట్యాంక్ నుండి బోడగుట్ట దొంక వరకు రూ. కోటి 21 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... సంవత్సరంన్నర కాలంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేపట్టామని అన్నారు. అర్హులైన పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందించే బాధ్యత తాను తీసుకుంటున్నానని అన్నారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, ఇఇ వి. యుగంధర్, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస్ రెడ్డి, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# పిఆర్ టియుటిఎస్ జిల్లా నూతన అధ్యక్షులుగాపూనేం నరసయ్య

### మోసాలను సహించేది లేదు ... ప్రధాన కార్యదర్శి ప్రభాకర్

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచ పిఆర్ టియుటిఎస్ నూతన కమిటీ అధ్యక్షులుగా పూనేం నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్ లను నియమిస్తూ రాష్ట్ర పిఆర్‌టియు టీఎస్ అధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి అధికారికంగా తెలియజేయడం జరిగినది. ఆదివారం జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పూనేం నరసయ్య మాట్లాడుతూ ఈనెల 14న శనివారం పాల్వంచ పట్టణ టిటిడి కళ్యాణ మండపంలో జరిగినటువంటి సమావేశంలో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అడ్ హక్ పద్ధతిలో జిల్లా అధ్యక్షుడిగా నన్ను నియమించడం జరిగినది. ఈనెల 19న అడ్ హక్ పద్ధతిలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా భుక్య భాస్కర్, తేజావత్ రవీందర్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలుగా కళావతి నియమించడం జరిగింది. పిఆర్‌టియు టిఎస్‌కు మరో అనుబంధ సంస్థలు గాని సంఘాలు గాని లేవని ప్రకటించారు. గతంలో సస్పెండ్ కు గురి అయిన డి వెంకటేశ్వర్లు తనకు తాను జిల్లా అధ్యక్షునిగా ప్రకటించుకోవడానికి సరికాదని తెలిపారు. సంఘాన్ని అడ్డుపెట్టుకొని జిల్లా కేంద్రముగాను పి ఆర్ టి యు టీఎస్ భవన నిర్మాణానికి కనిష్టంగా రూ 5000 నుండి రూ 2 లక్షల వరకు వసూలు చేశారని, హౌసింగ్ సొసైటీ పేరుతో 1500 చొప్పున 750 మంది ఉపాధ్యాయుల తీసుకున్నట్లు




ప్రాథమిక సమాచారం ఉంది. ఇటువంటి మోసాలకు పాల్పడిన వ్యక్తికి జిల్లా ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతున్నరవి మద్దతు తెలపడం సరికాదంటూ రాష్ట్ర కమిటీ తనను కూడా సస్పెండ్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ వారు చేసుకున్నటువంటి ప్రకటన పై రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు భాస్కర్ రావు,రవీందర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కళావతి రాష్ట్ర కార్యదర్శి చందు, మోహన్ జిల్లా ఉపాధ్యక్షులు రామారావు, మండల బాధ్యులు ,రమేష్, శ్రీకాంత్, శ్రీ రాములు, రమేష్ బాబు, అరుణ,ఉమా, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# 4025 కేజీ ల నల్ల బెల్లం, 20 కేజీల పటిక బొలెరో పికప్ వాహనం పట్టివేత



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** ఖమ్మం ఎన్ఫోర్స్మెంట్ డిసి జి .జనార్ధన్ రెడ్డి , ఏసి జి గణేష్, ఏఈఎస్ కే .తిరుపతి ఆదేశాల మేరకు దమ్మపేట సెంటర్, పాల్వంచలో ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో బొలెరో పికప్ వాహనములో 4025 కేజీల నల్ల బెల్లం, 20 కేజీ ల పటిక , 10 లీటర్ల నాటు సారాయిని పట్టుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు ముద్దాయి లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి , 2 సెల్ ఫోన్ లు స్వాధీనపరచుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం ఎస్ హెచ్ ఓ ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పాల్వంచ లో అప్పగించారు.ఈ తనిఖీలలో ఎస్ఐ సిహెచ్ .శ్రీహరి రావు,హెడ్ కానిస్టేబుల్ కరీం, కానిస్టేబుల్స్ వెంకట్,హరీశ్, వీరబాబు పాల్గొన్నారు. మత్తు పదార్థాల రవాణా మరియు వినియోగం గురించి ఏదైనా సమాచారం ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 18004252523 కు డయల్ చేసి తెలియజేయగలరని కోరారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) -** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు, మరియు అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్ధప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆదేశముల మేరకు పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు ( చీకటి కార్తీక్, ప్రెండ్లి రామిరెడ్డి, చెవుగాని పాపారావు గార్లు పర్యవేక్షించారు.

### నేడు న ఆలయంలో "రుద్రహెూమం"

"మాసశివరాత్రి " సందర్భంగా సోమవారం రోజున "రుద్రహెూమం" ఉదయం 9.00గం.ఎల నుండి మధ్యాహ్నం 1.00 గం? వరకు మరియు స్వామివారి కళ్యాణం ఆలయ ఆవరణలో గల యాగశాలలో అత్యంత వైభవంగా, శాస్త్రోక్తముగా నిర్వహించబడును. కలియుగములో మానవులకు సంప్రాప్తించే కష్ట, నష్టముల నుండి విముక్తి కలిగించే మహిమాన్వితమైన హెూమం రుద్రహెూమమని పురాణాల ద్వారా తెలుస్తున్నది.ఈ రుద్రహెరీమములో పాల్గొన్న వారికి రుద్రుడు (శివుడు) కష్టములు, దారిద్ర్యము, రుణబాధలు, ఇతర ఇబ్బందుల నుండి విముక్తులను చేసి ఆయురారోగ్య, అష్టైశ్వర్యాను కలుగచేయును. ఈ రుద్రహెూమంలో పాల్గొను భక్తులు ముందుగా గానీ, అదే రోజు గానీ రూ.1,516/-లను కట్టి గోత్రనామములు నమోదు చేసుకొని హెూమంలో పాల్గొనగలరు. పాల్గొన్న దంపతులకు శేషవస్త్ర ప్రసాదము అందచేయబడును. ప్రత్యేక్షంగా పాల్గొనలేని భక్తుల పేర సంకల్పం ప్పం చేసి హెూమము నిర్వహించబడును. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరు.

### దేవాలయ ఆవరణలో నూతన గదుల నిర్మాణమునకు ఈ-టెండర్స్ ఆహ్వానం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో నూతనంగా నిర్మాణం కాబడిన షాపింగ్ కాంప్లెక్స్ పై భాగంలో 12 గదులు నిర్మాణమునకు ఆన్లైన్లో వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోగలరు. బిడ్ డౌన్లోడింగ్ ప్రారంభ తేది ఈనెల 14 నుండి బిడ్ డౌన్లోడింగ్ ముగింపు (దాఖలు) తేది ఈనెల 30 వరకు మాత్రమేనని తెలిపారు.

# జనహిత ఫౌండేషన్




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచ లో ఉన్నటువంటి జనహిత ఫౌండేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆదివారం అశ్వారావుపేట మండలము, నందిపాడు గ్రామంలో ఉన్నటువంటి సౌలం కాంతారావు గత ఆరో నెలలుగా గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. భార్య సమ్మక్క కాంతారావు ఇద్దరు కూలి పనికి వెళ్తేనే ఇల్లు గడుస్తుంది. కాంతారావు అనారోగ్య కారణంగా సమ్మక్క కూడా తనను చూసుకోవటానికి ఇంటి వద్దనే ఉంటూకూలి పనికి వెళ్లడం లేదు ఇల్లు గడవడం కష్టంగా ఉంది. హైదరాబాదు హాస్పిటల్ కి వెళ్లి రావటానికి కూడా వారి దగ్గర రవాణా చార్జీలు కూడా లేవు చాలా కష్టంగా ఉంది అని చెప్పారు. వార్తలలో వచ్చిన కథనాలు విని జనహితా ఫౌండేషన్ సభ్యులుచలించి వారికి రూ 10వేలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. జనహితా ఫౌండేషన్ అధ్యక్షురాలు బేరా లక్ష్మీ స్వయంగా వారిని ఇంటికి వెళ్లి కలిసి వారికి సహాయం అందజేశారు.


# సండే బ్రిక్స్ ఛాలెంజ్ లా పాల్గొన్న జూలూరుపాడు ఐకెపి సిబ్బంది



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రగతి మైదానంలో ఆదివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచన మేరకు మట్టి ఇటుకలు తయారీ సండే బ్రిక్స్ ఛాలెంజ్ లో జూలూరుపాడు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.కలెక్టర్ సూచించిన నిర్ణీత సమయంలో మట్టి ఇటుకలను తయారు చేసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా టోపీ,టీ షర్ట్ ను బహుమతి గా పొందారు.సండే బ్రిక్స్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం సత్యనారాయణ, ఎపిఎం రవి కుమార్, సీసీ లు బండ్ల మధుసూధన్, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది భద్రం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ప్రజా ప్రతినిధులు





**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్‌న్యూస్)-** మండలపరిధిలో జరిగిన లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు మనుమడు,మనుమరాలు దోతీ, ఓణీలు కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు , మాజీ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు, మాజీ గ్రంధాలయ చైర్మెన్ దిండిగల రాజేందర్, బి.ఆర్.ఎస్. నాయకులు వనమా రాఘవేంద్ర రావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.